“చాలా గట్టి చిక్కు వచ్చి పడింది బావా!” అన్నాడు సంపత్ కుమార్ చాముండేశ్వరరావు గారితో.

“ఆ సిక్కు యిడే ఉపాయం సెప్తాను గాని ముందు ఈ తీర్థం ఉచ్చుకో. ఇది గొంతులో దిగితే సాలు, నీ మూడ్ వోలంపిక్‌లో మెడలు గెల్సినట్టు మారిపోద్ది” అన్నారు చాముండేశ్వరరావు గారు బావమరిదికి గ్లాసు అందిస్తూ.

## కారం కారం కథా ప్రభ



“చూసినావా! నీ మొగం ఎలా తలుక్కుమని ఎలిగిపోనాదో. యిప్పుడు సెప్పు, ఆ గట్టి సిక్కు ఏటో?” అన్నారు చాముండేశ్వరరావు గారు, బావమరిది గ్లాసు ఖాళీ చేశాక.

“చెప్తా. పుర అభివృద్ధి సంస్థ మాడల్ టౌనులో మా ఆవిడకి ఒకే ప్లాటు అలాట్ చేసిందిగా.”

“ఔను. ఆ ప్లాట్లకి లాటరీ యెట్టినారు కదా. నాను మంత్రిగారిసేత సెయర్మెన్‌కి సెప్పించి లాటరీలో నీ బార్య పేరు కూడా ఒచ్చేలా మాజిక్ సేయించినా. ఇప్పుడు ఏటయింది?”

“అసలు మా ఆవిడ లాటరీకి ముందు రోజే అప్లికేషను ఫార్మ్ దాఖలు చేసింది. అంటే ఆఖరి తేదీ దాటిన రెండు నెలల తర్వాత. అలా దాఖలు చేయగా, పుర అభివృద్ధి సంస్థ చాటుగా స్వీకరించిన కొన్ని అప్లికేషన్ ఫార్మ్‌లు ఉన్నాయిట. ఇది ఎలా తెల్సిందో కొంతమంది అప్లికెంట్లకి తెలిసింది. వాళ్లు ఇది కుంభకోణం అని కోర్టుకి వెళ్లారు. ఇప్పుడు ఆ ప్లాట్‌ని ఎలా దక్కించుకోవడమా అని నా సమస్య...”

“సూడు బామ్మర్దీ. సరిగ్గా అటుఒంటి సమస్సే నాకు ఓసారి ఎదురైనాది. దాన్ని నా నెలా

ఎదుర్కొన్నానో సెప్తా యినుకో.

"ఈ ఊల్లో 20 ఏల్లగా దేసబక్తుల హవుసింగ్ కోపరేటివ్ సొసైటీ ఉండినాది. దానికి ఊరు నడిబొడ్డులో పెద్ద యిస్తీర్నంగల బూమి మంజూరు అయినాది. దాన్ని డివలప్ సేసి ప్లాట్లుగా పంచి సబ్యులకు ఇచ్చినారు. అయితే సబ్యులలో శానామంది డబ్బు కట్టకపోవడం ఒలనా, కొంతమంది అయి తంవకి అక్కరనేదని అనడం ఒలనా సబ్యత్వం కోల్పోయినారు. ఆ కారనంగా కొన్ని కాలీలు ఒచ్చినాయి.

"ఆ కాలీలు ఎట్టా నింపడంవా అన్న పెస్న ఒచ్చినాది. సొసైటీ కొత్త ప్రెసిడెంట్ జోగిరాజాగారు ఐ.ఏ.ఎస్.కి సెందిన మనిసి. పెద్ద పదవిలోంచి రిటైరయినాడు. ఆయనకి అటు రాజకీయయేత్తల తోనూ, యిటు పెబుత్వ అదికార్లతోను బాగా పరిసయం ఉంది. ఈ ఊల్లో నేష్నల్ క్లబుకి ఆయన రోజా సాయంతరం యెల్తాండేవోరు. నేషనల్ క్లబ్ అంటే ఈ ఊల్లో పెతి పెద్దమనిసి దానికి తప్పనిసరిగా మెంబరు అవఒలిసిందే కదా.

"ఆయనతో క్లబ్బులో శానామంది పెద్ద

# కలియుగ కృష్ణార్జునులు
## (హవుసింగ్ సొసైటోపాఖ్యానము)

పులిగడ్డ విశ్వనాథరావు







మణుసులు సొసైటీలో కాలీలు ఉంటే తంవని సబ్యులుగా సేర్పుకోంవని యేడుకుంతూ ఉన్నారు. మరి సొసైటీ ప్లాట్లని లచ్చకి అమ్మితే ఆటి బజారు దర పది, పదిహేను లచ్చలు. డబ్బు యెవురికి మాత్రం సేదుగా ఉంటది సెప్పు?

"నాను కూడా ఆ క్లబు మెంబర్నే. తరసు యెల్తా ఉండేఓణ్ణి. నాను జోగిరాజా గార్ని మా

# సౌందర్య లహరి
## జి. శోభ

**సంగీత (వరంగల్)**

**ప్రశ్న: నాకు ముగ్గురు పిల్లలు. పెద్దమ్మాయికి పదహారు సంవత్సరాలు, రెండవ అమ్మాయికి 12 సంవత్సరాలు, 3వ అమ్మాయికి 10 సంవత్సరాలు, నాకు, నా ముగ్గురు పిల్లలకు పైపెదవి మీద రోమాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. బయటికి వెళ్లాలంటే బాధగా ఉంది. మా అమ్మాయిలను అందరూ-మీరు అబ్బాయిలా అని హేళన చేస్తున్నారు. మాకు సలహా ఏమిటి?**

జవాబు : అవాంఛిత రోమాలకు శాశ్వత పరిష్కారం నవీనమైన న్యూయార్క్ వారి ఐ.బి. ప్రోబ్ విధానం. పరిష్కారం ఉంది కాబట్టి బాధ పడాల్సిన అవసరంలేదు. కాని ఈ ట్రీట్‌మెంట్ పదమూడు సంవత్సరాలు దాటిన వారికి మాత్రమే చేస్తారు. మీరు, మీ పెద్దమ్మాయి మాత్రమే ఈ ట్రీట్‌మెంట్ తీసుకోవచ్చును. ఈ ట్రీట్‌మెంట్ ఖర్చు పూర్తిగా మధ్య తరగతి వారికి అందుబాటులోనే ఉంటుంది. వెంటనే మీకు దగ్గరలో ఉన్న బ్యూటీ పార్లర్లలో సంప్రదించండి. అయితే ఈ ట్రీట్‌మెంట్ కేవలం అనుభవజ్ఞులతో మాత్రమే చేయించుకోవాలి.

**నందిత (హైదరాబాద్)**

**ప్రశ్న: నాకు బ్రెస్ట్‌నైన వెంట్రుకలు ఉన్నాయి. మా హాస్టల్‌లో అందరూ షేవింగ్ చేయమని అంటున్నారు. మీరు సౌందర్య లహరిలో రాసిన వ్యాసాలు, జవాబులు చూశాను. షేవింగ్ వలన వెంట్రుకలు ఎక్కువ అవుతాయని మీరు రాశారు. మరి నేను ఐ.బి. ప్రోబ్ ట్రీట్‌మెంట్ తప్పని సరిగా చేయించాలా? ఒకవేళ చేయించకపోతే మొత్తం శరీరమంతా వెంట్రుకలు పెరుగుతాయా? ఇలా ఎందుకు పెరుగుతాయి?**

జవాబు : వెంట్రుకలు శరీరమంతా పెరగడానికి ముఖ్య కారణాలు హార్మోనుల అసమతుల్యత, బహిష్టులు సరిగా రాకపోవడం, వంశ పారంపర్యంగా ఉండడం కారణాలు. షేవింగ్ వలన వెంట్రుకల కుదురు మరింత బలంగా మారుతుంది. మంచి నిపుణులైన వైద్యులతో హార్మోనుల పరీక్ష చేయించి ఐ.బి. ప్రోబ్ విధానంతో ట్రీట్‌మెంట్ చేయించుకోండి.

**గిరిజ (బెల్లంపల్లి)**

**ప్రశ్న: నాకు మొటిమలు ఎక్కువగా ఉన్నాయి. నా వయస్సు 40 సంవత్సరాలు. నాకు ఈ వయస్సులో మొటిమలు ఎందుకు వస్తున్నాయో అని చాలా బాధగా ఉంది. దీనికి ఏదైనా మంచి నివారణ మార్గం తెలియచేయండి?**

జవాబు: యుక్తవయస్సులో మాత్రమే మొటిమలు వస్తాయనే అపోహ ఉండేది. అధికంగా కొవ్వు పదార్థాలు వాడటం, గర్భ నిరోధక మాత్రలు వాడటం, సమతులాహారం తీసుకోకపోవడం, కనబడ్డ ఫేస్ క్రీమ్‌నల్లా వాడటం... ఇలా చాలా రకాల కారణాలుంటాయి. మొటిమలు రాకుండా ఉండాలంటే పై జాగ్రత్తలు పాటిస్తూ తులసీ, పుదీనా ఆకుల రసాన్ని మొహానికి పట్టించి పది నిమిషాలు ఆరనిచ్చి చల్లని నీటితో కడిగి వేస్తుండండి.

**హరిప్రియ (గంగిపెల్ల)**

**ప్రశ్న : నేను చామనఛాయలో ఉంటాను. పెదవుల కింద, చుబుకం పైభాగాన లావుగా ఉంటుంది. నాకు ట్రీట్‌మెంట్ ఎన్ని రోజులు పడుతుంది? దయచేసి సమస్యకు పరిష్కారం తెలియచేయండి?**

జవాబు: మీకు పెదవుల కింది భాగం లావుగా ఉండటాన్ని డబుల్ ఛిన్ అని అంటారు. మీరు హైదరాబాద్ వచ్చి నిపుణులయిన ప్లాస్టిక్ సర్జన్లను సంప్రదించినచో మీ సమస్య పూర్తిగా తీరుతుంది.


పాఠకులకు బ్యూటీషియన్ శోభ ఇస్తున్న 10% రాయితీ కూపన్

**సింధు ఎలక్ట్రాలసిస్ అండ్ స్కిన్ కేర్ క్లినిక్**

3-4-340/2, ఆర్.బి.వి.ఆర్. కామర్స్ బిల్డింగ్, బర్కత్‌పురా పోస్టాఫీసు దగ్గర, హైదరాబాద్ - 500 027. ఫోన్ : 669026


**గమనిక**

**★ ఒక సారి ఆంధ్రప్రభ పాఠకులుగా డిస్కౌంట్ కూపన్‌తో పరిచయమైన వారికి ప్రతిసారి డిస్కౌంట్ ఇస్తామని బ్యూటీషియన్ శోభ తెలియచేస్తున్నారు.**

---

సిరంజీవి మాదవరావుకి కూడా ఒక ప్లాటు ఒచ్చేలా సూడమని కోరినా. సొసైటీలో మెంబరషిప్పులు కాలీ ఉన్నాయి కాని ఇదిఒరకే సబ్యత్వానికి దరకాస్తులు యెట్టుకున్నోల్ల లిస్టు ఒకటి ఏడ్సింది. దాన్ని దిక్కుమాలిన పాత కారెబరగం గుర్తించినాది కూడా. మరి కొత్తోల్లని ఎట్టా సేర్సుకోడం? అలా సేర్సుకుంతే ఆ లిస్టులో ఉన్నోల్లు గొడవ సేయరా? జోగిరాజు గారు నాకు యీ యిసయం సెప్పి, ఏం సేయాలని అడిగినారు.

'ఆ లిస్టులో ఓల్లు ఏ దిక్కు దివానం లేని సన్నాసులు. ఆ లిస్టుని ఏదో మిస మీద రద్దు సేయొచ్చు. ఇంక కాబోయే కొత్త సబ్యులు ముక్కెమైన యెక్తులు కదా. యెవురూ ఆల్ల సబ్బెత్వాన్ని పెస్నించనేరు. ఆల్ల లిస్టుని ఆమోదించండి. ఏం వొచ్చినా నాన్నునాగా, సూటుకుంతా,' అనినా నాను."

"అది సరే ననుకోండి. మరి పత్రికల్లో అడ్వర్టయిజు సేయకుండా యీల్లని సబ్యులు ఎందుకు సేసినారని ఎవుడైనా అడిగితే?" అని పెస్నించినాడు జోగిరాజుగారు. మరి ఆయన పెబుత్వ అదికారిగా రిటైరయినాడు కదా. నియమాలని పాటిత్తునట్టుగా కనబడతూ యిల్లు సెక్కబెట్టుకోవాలని ఆయన సిద్దాంతం. నా బోటి రాజకీయయేత్తకి నియమాలంటే కాతరుండదు.

మరి పెద్ద జంతువులు సాలిగూల్లని కాతరు సేత్తాయా? ఆటిని తుడుసుకుంటు ముందుకు సాగిపోతాయి. అదే సిన్న సిన్న రెక్కల పురుగులు ఐతే ఆటిలో సిక్కుకు సత్తాయి. ఈ నియమాలు సాలిగూల్ల లాటివే, సిన్న పురుగులకే ఆటిఒలన పెమాదం.

"ఆ కాలనీలో దుండగీతనం ఉందని, దాన్ని తొలగించడానికి ఈ పెద్దమణుసుల్ని సబ్యులుగా తీసుకున్నాంవని సెప్పండి. పత్రికలో పెకటన మాటంటారా, సొసైటీ ఒకీలు ఎంవంటాడో కనుక్కోండి. ఆయన ఉపాయం సెబుతాడు", అనినా.

"అసలు అట్టాటిదేదీ అవుసరం నేదట. సొసైటీ నియమావలిలో అట్టా నిబందన నేదే నేదని అంతున్నాడు ఒకీలు."

'మరేం. మీరేంవీ సంకోచించకుండా పని కానీయండి. ఏంవైనా ఇబ్బందొత్తే నాన్నునాగా,' అని హామీ ఇచ్చినా.

"పాత కార్రెవొరగం గురితించిన లిస్టు పెబుత్త ఆమోదం పొందనేదని, అందుఒలన అది పనికి రాదని సెపుతూ పేరు పెతిస్టగల యాబయి ముక్కెమైన యెకుతులని కొత్త కార్రెవొరగం సబ్యులుగా నియంచినాది. అంతేకాక ఆరిపేర్లని పెబుత్తం ఆమోదించ వలసిందని కొత్త కార్రెఒరగం కోరినాది. ఈ ముక్కెమైన యకుతులలో యెవరున్నారు అనుకున్నావు? మంత్రుల కొడుకులు, అల్లుల్లు, పెద్ద అదికార్లు, రాజకీయ యేత్తలు ఉన్నారు. ఆ రోజు పెబుత్త సెలవు దినం. అయినా కొత్త కార్రెఒరగం హుటాహుటిని కొత్త లిస్టుని సంబందించిన పెబుత్త అదికారి కాడకి పంపినాది. ఆ అదికారి యెంటనే సంతకం యెట్టేసినాడు. మామూలుగా అయితే నెల్లాళ్ళ నుంచి ఆరు నెలలు పట్టొచ్చు. కాని దాంట్లో పెముకులు ఉన్నారని జోగిరాజు గారు ముందుగానే ఆ అదికారికి పోను సేసి సెప్పినారు. అంతేకాదు, ఆ లిస్టులో స్వయంగా ఆ అదికారి కొడుకు పేరు కూడా ఉంది.

"ఆ యాబయిమంది పెముకులని దేస బకుతుల హవుసింగు కోపరేటివ్ సొసైటీకి

సభ్యులుగా యేసుకుని, యెంటనే ఆల్లకి కూడా ప్లాట్లు మంజూరు సేసినాది కొత్త కార్రెఒరగం. మా మాదవరావుకి కూడా ఒక ప్లాటు ఒచ్చినాది. మరి ఆడి పేరు కూడా యాబయిమందిలో ఉన్నాది కదా. నాను హాయిగా నిట్టూర్సినా. దాని మీద మంచి మయసబలాటి బవంతి కట్టించాలని నాను ప్లాను యేత్తున్నా. యింతలో పిడుగులాంటి వారత ఒచ్చినాది. పాత లిస్టులో సన్నాసులు కోర్టుకెల్లి స్టే ఆరడారు ఒట్టు కొనినారు. కద అడ్డం తిరిగినాది.

"మరనాడు దినపత్రికలలో పెముకుల పేర్లు ఒచ్చినాయి. పలానా రాజకీయయేత్త కొడుకు మాదవరావుకి కూడా దీంటిలో ప్లాటు ఒచ్చినాది అని రాసుంది. 'హవుసింగ్ సొసైటీలో పుర పెముకులు సేసిన గల్లంతు' అనే సీర్సిక కింద జరిగిన కధంతా పొల్లు పోకుండా రాసుంది ఒక పత్రికలో. మరో పత్రికలో 'పెముకులచే బూమి దోపిడి' అనే సీర్సిక కింద సొసైటీ కొత్త సభ్యుల యివరాలతో సగా ఆ సభ్యుడు యెవరి కొడుకో, అల్లుడో ఆడి బొమ్మ కూడా యేసినారు. నా బొమ్మ కూడా యేసినారు. ఊల్లో పెద్ద సంచలనం రేగినాది. యాడ సూసినా ఆడ జనం 'సూసినావా, యీ దొంగ నా కొడుకులు పెజాసేవ యెట్టా సేత్తున్నారో?' అనీ, 'సాముండేస్స్రావు కూడా ఉన్నాడట. ఆడి కబుర్లు యింటే ఆడు అపర సత్తె అరిస్సందురుడు అనిపిత్తాడు. కాని ఇయాల ఆడి నిజరూపం బైటపడినాది,' అనీ అనుకుంతున్నారు.

"ఈ అడుసుల్లోంచి ఎట్టా బైటపడి కాల్లు కడుక్కోడం అని నాను తలపోసినా, మనం యేం సేయాలనుకునినా, యీ కోర్టులు ఓటి ఒచ్చి పడి నాయిగా. యీ కోర్టులు మాకు కొండల్లా అడ్డు ఒత్తే, యీ పత్రికలు కాకుల్లా పొడుసుకు సంపు తాయి. రాజకీయ ప్రాబలయం ఉంతే యెవుడు మాత్రం తన పబ్బం గడుపుకోడు సెప్పు? తోటి మణిసికి సాయం సేత్తున్నప్పుడు సొంత కొడుక్కు సగాయం సేయడం తప్పా? అయన్నీ యెవురికి కావాల. పెత్తుతం యీ యిరకాటంలోంచి బైట పడడం అవుసరం. సావు తప్పి కన్ను లొట్ట పోయి నట్టు ప్లాటు పోతే పోయినాది, నా రాజకీయ బతుకు పదిలంగా ఉంటే, అదే పది యేలు అను కుని ఓ పత్రికా ప్రకటన సేసినా. అదిలా ఉంది.

" 'నా స్నేయితుడు ఒకడు యిదిఒరకు దేస బక్తుల హవుసింగ్ సొసైటీకి సభ్యుడిగా ఉండేవోడు. తర్వాత ఏదో సొంత కారనం ఒలన తన సభ్యతాన్ని ఉపసంవరించుకుంతూ మా అబ్బాయి మాదవ రావుకి ఆ సభ్యత్తం ఇవ్వవలసిందని కోరినాడు. సొసైటీ పాలనా ఒరగంవోరు మాదవరావుని సభ్యుడిగా సేర్సుకుని మా స్నేయితుడి ప్రయూరిటీ ఆడికి ఇచ్చినారు. అయినా మాదవరావుకి ప్లాటు అక్రాంవంగా ఒచ్చినాది అన్న అపవోదాన్ని పూత్తిగా నిరుమూలింసడానికి మావోడు సొసైటీ సభ్యత్తాన్ని రద్దు సేసుకుంటు, సొసైటీ అలాటు సేసిన ప్లాటు పట్ల తన సర్వ అక్కులనీ ఒదులుకుంటున్నాడు.'

"యిది సూసి నవ్వినోల్లు నవ్వినారు. కాని ఆల్ల నవ్వు ఒలన నాకేం బాదానేదు. కాని పత్రికలోల్లు మాత్రం పెస్నలు లేవనెత్తినారు. ఆ స్నేయితుడు యెవురు? అలా మాజీ సభ్యుడు కోరితే, ఆడి సభ్యత్తం మరోడికి మిరాసీగా ఇవ్వొచ్చునా? అలా యిచ్చినా ఆ సభ్యుడి ప్రయూరిటీ ఈ కొత్త సభ్యుడికి యివ్వఒచ్చునా? యీ పెస్నలకి సమూదానం యిచ్చి, కొరివితో తల గోక్కునే ఎర్రిబాగులోడినా నాను? నోర్మూసుకు కూకున్నా. ఊరుకున్నంత ఉత్తమం నేదు, బోడు గుండంత సుబ్రంనేదు అని ఊరకనే అనినారా పెద్దలు. మరి ఈ కళనే సానపట్టి ఆయుదంగా సేసుకుని దేసాన్ని యేలిన అదినేతలు లేరా యేటి?

మొత్తం మీద ఈ కుంబకోనం కాలగర్బంలో కలిసిపోనాది. పెజలు, పత్రికలు మర్సిపోయినాయి. రాజకీయాల్లో నా జీయితనౌక మల్లా ముందుకు చొచ్చుకుపోసాగినాది. అర్దం అయిందా, బామ్మర్దీ?'

"అర్దం అయింది, బావా! అవసరం అయి నప్పుడు ఉమ్మిన ఉమ్మిని మళ్ళా నాకేయడానికి జంకకూడదు. అంటే మా ఆవిడకి అలాట్ అయిన ప్లాట్‌ని వదులుకోవాలంటావు. సరే, అలాగే చేస్తా. ఇంక సెలవు."

"యెల్లిరా. జాగర్తగా యెల్లు. అసలే తూలిపోతున్నావు." ●

